## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.11.12.2018.**

## తలుపులు తెరిచి ఉన్న ఇళ్ళలో దొంగతనానికి పాల్పడే పాత నేరస్థుడు అరెస్ట్

***అతని వద్ధ నుండి సుమారు రూ.6.20 లక్షలు విలువ చేసే సొత్తు స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్ మరియు లా & ఆర్డర్ డిసిపి జోన్-2 శ్రీ సి. హెచ్.వెంకటప్పల నాయుడు ఐపిఎస్ గార్ల పర్యవేక్షణలో సిసిఎస్ ఏసిపి శ్రీ సుందరరాజు గారి ఆదేశాల మేరకు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు, అనుమానాస్పద వ్యక్తులు మరియు పగలు మరియు రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడే నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.11.12.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన సమాచారము మేరకు పాత నేరుస్తుడైన షాన్ వాజ్(28) అను అతను విజయవాడ గవర్నర్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గల రాజగోపాల చారి వీధిలో అనుమానంగా తిరుగుతున్నందున అదుపులోనకి తీసుకొని విచారిచడం జరిగింది.

విచారణలో...పై నిందితుడు షాన్ వాజ్(28) విజయవాడ కృష్ణలంక ప్రాంతానికి చెందిన వాడు, పాత నేరస్థుడు ఇతనిపై ఇప్పటి వరకు 40కి పైగా చోరీ కేసులు ఉన్నాయి. గతంలో పైయింటింగ్ పనిచేసి జల్సాలకు, వ్యసనాలకులోనై అప్పులు అధికం చేయడం వలన వాటిని తీర్చుకొనుటకు తేలికగా డబ్బులు సంపాదించాలని ఈ క్రమంలో 2010 నుండి దొంగతనాలు చేయ్యటం ప్రారంబించి గతంలో విజయవాడ, కృష్ణజిల్లా, గుంటూరు మరియు పశ్చిమగోదావరి జిల్లాలలో గల పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో పలుచోరీ కేసులలో చేసి అరెస్టు కాబడి జైలుకు వెళ్ళి జైలు నుండి బయటకు వచ్చిన తరువాత తన నేరప్రవృత్తిన మానకా మరలా దొంగతనాలను చేయడం ప్రారంభించినాడు.

ఈ క్రమంలో విజయవాడ నగరంలోని భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో-9, పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మరియు వీటితో పాటు గుంటూరు జిల్లాలోని మంగళగిరి టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-2 మొత్తం 14 నేరాలు చేయగా అతని వద్దనుండి సుమారు రూ.6.20 లక్షల విలువ చేసే 279 గ్రాముల బంగారం, సెల్‌ఫోన్‌లు-4, ఎల్.ఇ.డి టీ.వి-1, మోటార్ సైకిల్స్-2 మరియు నగదు రూ.50,000 స్వాధీనం చేసుకోవడం జరిగింది.

జరిగిన దొంగతనంపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అయా పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా పై నిందితుడిని ది.11.12.2018న విజయవాడ, గవర్నర్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గల రాజగోపాల చారి వీధిలో అరెస్ట్ చేయడం జరిగింది.

--xx--